# సృజనాత్మకతను వెలికి తీయడానికి సైన్స్ ఎగ్జిబిషన్లు దోహదం

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నకలెక్టర్



సంగారెడ్డి, మార్చి01 ( సిరి న్యూస్ )

జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని ఐఐటి హైదరాబాద్ వారు సృష్టి  సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని శనివారం ఐఐటి హైదరాబాద్ నందు రూరల్ డెవలప్మెంట్ సెంటర్ అండ్ ప్రయాస్ వారు నిర్వహించిన కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్, క్రాంతి వల్లూరు, ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ బి.ఎస్ మూర్తి  పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో, కలెక్టర్ క్రాంతి వల్లూరి, మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్రస్థాంకేతికను, సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలియజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్న ప్రాజెక్టులలో మొదటి పది స్థానాలలో సంగారెడ్డి జిల్లా నుంచి ఐదు ప్రాజెక్టులు ఈ కార్యక్రమానికి ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం  అని సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు,అన్నారు.. మొదటి  బహుమతి: జడ్పిహెచ్ఎస్, గుమ్మడిదల విద్యార్థులు( క్రాప్ ప్రొటెక్టర్ ),4వ బహుమతి జడ్పిహెచ్ఎస్ గుమ్మడిదల (స్మార్ట్ హెల్మెట్ ),5వ బహుమతి జెడ్పిహెచ్ఎస్ ఇంద్రకరణ్ (ప్లెక్సీ షూస్ ),6వ  జెడ్ పి హెచ్ ఎస్ , కంది (రెయిన్బో రాకెట్స్),10 వ  శ్రీ సాయి కృష్ణవేణి హై స్కూల్,జోగిపేట (మెట్రో కార్గో) సృష్టి సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొని  బహుమ తులు, ప్రశంసా పత్రాలను తీసుకోవడం జరిగింది. విద్యార్థులకు ,వారి గైడ్ టీచర్లకు డిసిఈబి ,సెక్రటరీ లింబాజిజిల్లా సైన్స్ అధికారి పి. సిద్ధారెడ్డి  అభినందించారు.

## వెన్నెల హాస్పిటల్‌లో బాలింత మృతి

### వైద్యుల నిర్లక్ష్యమే కారణం అంటూ బంధువులు ఆందోళన

సంగారెడ్డి, మార్చి 01 (సిరి న్యూస్)



సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లిలోని వెన్నెల హాస్పిటల్ లో బాలింత మృతికి వైద్యుల నిర్లక్ష్యం కారణమని బంధువులు ఆరోపించారు. హాస్పిటల్ ముందు బంధువులు ఆందోళన చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.  పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు  కోహిర్ మండలం మాద్రి గ్రామానికి చెందిన మంగలి మహానంద( 25 ) శుక్రవారం నాడు జహీరాబాద్ పట్టణంలోని నీలం హాస్పిటల్లో డెలివరీ అయింది. తర్వాత బ్లీడింగ్ ఎక్కువ కావడంతో రాత్రి మూడు గంటలకు సంగారెడ్డి చౌరస్తాలోని వెన్నెల హాస్పిటల్కు తీసుకొని వచ్చారు. చికిత్స చేస్తున్న సమయంలో బాలింతకు ఒకేసారి గుండెనొప్పి వచ్చి మృతి చెందిందని కుటుంబ సభ్యులకు ఆసుపత్రి సిబ్బంది తెలిపారని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ముందుగా చికిత్స చేస్తున్నామని చెప్పి నాలుగు గంటల తర్వాత వచ్చి మృతి చెందింది అని చెప్పడం ఏంటని బాధితులు ప్రశ్నించారు. దీంతో అక్కడినుండి సమాధానం చెప్పకుండా  డాక్టర్ వెళ్ళిపోయారు అనంతరం మృతురాలి బంధువులు వెన్నెల హాస్పిటల్ ముందు నిరసన వ్యక్తం చేసి ధర్నాకు దిగారు. డాక్టర్లు మాత్రం  మా వల్ల చనిపోలేదు అని మీరు ఏమైనా చేసుకోండి, అని నిర్లక్ష్యపు సమాధానం చెప్తున్నారని బంధువులు ఆరోపిస్తున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

గుమ్మడిదల, మార్చి 1 సిరి న్యూస్




గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరియు వివిధ విద్యా శాఖ  పదవులలో పనిచేశారు. పాఠశాల హెచ్ఎం గా రాగిణి, కాంప్లెక్స్ హెచ్ఎం గా విశాలి, మండల విద్యాశాఖ అధికారిగా శ్రీజ,  ఉప విద్యాశాఖ అధికారిగా హారిక,  పరిషత్  విద్యాశాఖ అధికారిగా భద్ర, నోడల్ ఆఫీసర్ గా శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ గా శ్రీధర్, జిల్లా విద్యాశాఖ అధికారిగా అమ్ములు, జాయింట్ డైరెక్టర్ గా సంకీర్తన, రీజనల్ జాయింట్ డైరెక్టర్ గా దేవకి, కమిషనర్ మరియు డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ గా రాజేశ్వరి, విద్యా శాఖ మంత్రిగా నవ్య మరియు  వివిధ  సబ్జెక్టులకు సంబంధించి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించినారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మరియు ప్రధానోపాధ్యాయులు రాంబాబు గారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని విషయాలు పాఠశాలలోనే నేర్చుకోవాలని ఉద్దేశంతో ఈ స్వయం పరిపాలన దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగినదని, విద్యార్థులు చాలా చక్కగా నిర్వహించారని  అభినందించినారు. విద్యార్థుల బోధన తీరును ఉపాధ్యాయులు  భాస్కర రావు, సంపత్ కుమార్, ప్రసాద్ ,విశ్వనాథ్, ఏసు పాదం శ్రీనివాసు, ఊర్మిళాదేవి, విజయ్ కుమార్, విజయ రాణి  సత్య శ్రీ, శ్రీదేవి, పోతన జ్యోతి , రాధ, పద్మ, జ్యోతి  వ్యవహరించారు. మంచి ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు.

## పుస్తె, మెట్టెలు అందజేత

పెద్ద శంకరంపేట, మార్చి 01 (సిరిన్యూస్):



మండల పరిధి లోని మక్త లక్ష్మాపురం గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన భిక్షం లక్ష్మి, భూషణంల కుమార్తె విజయ వివాహానికివిగ్రాం రామగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ విగ్రాం శ్రీనివాస్ గౌడ్ శనివారం నాడు పుస్తె, మెట్టెలు అందజేశారు. ఈ కార్య క్రమంలో మహాకాళి కృష్ణమూర్తి, ఎర్ర సురేందర్ గౌడ్, నాగరాజు, ఎర్ర కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం అందజేత

ఐడిఏ బొల్లారం, మార్చి 01 సిరి న్యూస్:



సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం పారిశ్రామిక వాడలోని శ్రీ శక్తి ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో ఇటీవల కృష్ణారావు అనే కార్మికుడు మృతి చెందాడు. కార్మికుల కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కుటుంబ సభ్యులు గుండ్ల మహేందర్ రెడ్డి, ఆనంద్ కృష్ణారెడ్డి, రవి సింగ్‌లను సంప్రదించగా పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి తొమ్మిది లక్షల రూపాయలు యాజమాన్యం ఇచ్చుటకు అంగీకరించడంతో శనివారం నాడు మృతుని కుటుంబ సభ్యులకు నష్టపరిహారాన్ని అందజేశారు.

## నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యేని పరామర్శించిన గూడెం

నర్సాపూర్,  మార్చి 01 సిరి న్యూస్

మెదక్ జిల్లా నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి



ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకోవడంతో విషయాన్ని తెలుసుకున్న పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శనివారం నాడు మదన్ రెడ్డిని  హైదరాబాదులోని ఆయన నివాసంలో పరామర్శించారు. ఆయన ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## అప్పుల బాధతో  వ్యక్తి ఆత్మహత్య

అందోల్, మార్చి 1 సిరి న్యూస్

అందోల్ మండలం కుమ్మరి గూడెం గ్రామానికి చెందిన కుంటి నాని (25)అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారు. అతనికి ఇద్దరు పిల్లలు భార్య మహేశ్వరి. వివరాల్లోకెళ్తే కుంటి నాని కూలి చేసుకుంటూ జీవనం గడిపేవాడు. అవసరాలకోసం 1,50,000 రూపాయలు అప్పుచేశాడు. అప్పులవాళ్ల ఒత్తిడి ఎక్కువయ్యేసిరికి ఏమిచేయాలో పాలుపోని స్థితిలో  ఊరిబయట ఉన్న అడవిలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటన స్థలాన్ని చేరుకున్న జోగిపేట ఎస్సైపాండు  ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని పోస్టు మార్టానికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.